www.maganti.org
email: contact@maganti.org
Vamsi M Maganti

# పొడుపు కథలు

 

ప్రతి భాషలో లిఖితంకానట్టి జానపద సాహిత్యం ఉంది. ఆ నోటా, ఈ నోటా జాలువారి పరవళ్ళుతొక్కి పరవశింపచేసేది ఈ జానపద సాహిత్యం. మన తెలుగు భాషలో జానపద సాహిత్యం పాటలు, కథలతో పాటు పొడుపు కథలను అంతర్భాగంగా చేసుకుని విరాజిల్లుతూ ఉంటుంది.

ఈ "పొడుపు" వెంట "విడుపు" తో శోభాయమానంగా పిల్లలలో విజ్ఞానాన్ని , జ్ఞాపకశక్తి, లోకజ్ఞానం పెంపొందించి వారి బుద్ధి వికాసానికి తోడ్పడటానికి మన పెద్దలు కనిపెట్టిన అతికమ్మని అమృతగుళికలే ఈ పొడుపు కథలు.

వీటికి సంస్కృత నామము "ప్రహేళిక / ప్రవల్హిక" - అనగా గూఢార్థములు కల కావ్య విశేషములు అని అర్థం.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

www.maganti.org
email: contact@maganti.org
Vamsi M Maganti

రెండు అర్థాలు, లేక నిగూఢార్థము కలిగి, చమత్కారంతో నిండి, రమణీయ అర్థాలు పొంది ఎదుటివారి మెదడుకి మేత పెట్టేవంటివి మన పొడుపు కథలు.

ఈ పొడుపు కథలకు వస్తువులు మన చుట్టూ ఉండే ప్రకృతిలోని పక్షులు, పండ్లు, కాయలు, క్రిమికీటకాలు, ఆకాశం, చంద్రుడు, సూర్యుడు, మనుషులు, వారి వృత్తులు , నానా రకాల స్వరూపాలు, స్వభావాలు. వీటిలొ వచనంలో ఒదిగినవి కొన్ని ఐతే, పద్యరూపంలో ప్రాసతో ఒదిగినవి కొన్ని, గీతాల్లో మరి కొన్ని , తత్వాలలొ మరి కొన్ని. వీటి గురించి ఎంత చెప్పినా మదికి మోదమే కలగుతుంది.

పొడుపు కథలకు ఉన్న గొప్ప సుగుణం ఏమిటంటే , ఇవి విన్నవెంటనే మనసుకి ఆలోచనలు కలిగించి, వివేచన పెంపొందించి వాటి విడుపు ఎలాగయినా విప్పాలి అనే జిగ్నాస పుట్టిస్తాయి.

పొడుపుకథల చరిత్రకి వస్తే వీటిలొ కొన్ని అతిప్రాచీనకాలం నుంచి, మన కావ్యాల్లో కథల్లో ఇమిడిపోయి ఉన్నాయి. ఉదాహరణకి కాశీమజిలీకథలే తీసుకోండి.అందులో మనకుకావలసినన్ని పొడుపు కథలు ఉన్నాయి.

మన తేటతెలుగులో లెక్కకు మిక్కిలిగా ఉన్న పొడుపుకథలు భాష, భావం ఒకదాని వెంట ఒక పోటీ పడి పరుగులు పెడుతున్నట్టుగా - ప్రశ్నించే విషయాన్ని, బహుపసందుగా రూపకల్పన చేసి, కొసమెరుపుగా వాటి విడుపు తెలుపుతూ ఉంటాయి.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

www.maganti.org
email: contact@maganti.org
Vamsi M Maganti

చిన్నప్పుడు ఎప్పుడో, విన్న ఈ పొడుపు కథలని ఈ సంకలనంలో
పొందుపరచటానికి ప్రయత్నం మొదలు పెట్టాను.

నాకు ఈపొడుపు కథలు సంకలనం చేయాలి అని అలోచన రావటానికి
మా అమ్మమ్మ గారు కాశీభట్ల కమలమ్మ గారు, మా ఐదుగురు
మేనమామలు, పెద్దమ్మ - సుబ్బమ్మ గారు , చిన్నమ్మ - శాంత / లలిత
గారి పేర్లు ముందుగా చెప్పుకోవాలి. మా చిన్నప్పుడు పిల్లలందరికీ
పొడుపు కథలు వేసి, "క" భాష నేర్పించి మా బుద్ధి
వికసింపచేసినందుకు సదా కృతజ్ఞుడిని.

మీ సలహాలకు ఎల్లవేళలా ఆహ్వానం. ఏదన్నా తప్పులు ఉంటే సహృదయంతో
సరిదిద్దమని విన్నపము.ప్రస్తుతానికి నాకు తెలిసిన, గుర్తు ఉన్న చాలా
కొన్ని పొడుపు - విడుపు లు వ్రాస్తున్నాను. మీకు తెలిసినవి ఏవన్నా ఉంటే
పంపించండి, సంతోషంగా ఈ సంకలనంలో అమరుస్తాను.

మీ వంశీ



PDF created with pdfFactory trial version www.pdffactory.com




గోడ మీదబొమ్మ
గొలుసులబొమ్మ
వచ్చేపోయేవారికి
వడ్డించే బొమ్మ

- తేలు

నేల మొలవనితుంగ
కుమ్మరివాడు చెయ్యని కుండ
చాకలివాడు చెయ్యని చలువ
వానకురవని నీళ్ళు

- కొబ్బరి కాయ

సూర్యుడు చూడనిగంగ
చాకలి ఉతకని మడుగు

- కొబ్బరి కాయ

www.maganti.org
email: contact@maganti.org
Vamsi M Maganti



PDF created with pdfFactory trial version www.pdffactory.com

 

ఇంటికి వెనక ఇంగువచెట్టు
ఎంత కోసినా గుప్పెడు కాదు
- పొగ

రాజ వారి తోటలో
రోజాపూలు
చూసే వారే గాని
కోసేవారు లేరు
- నక్షత్రాలు

చింపిరి చింపిరి గుడ్డలు
కానీ ముత్యాలవంటి బిడ్డలు
- మొక్కజొన్నపొత్తి

పొంచినదెయ్యం
పోయినచోట ప్రత్యక్షం
- నీడ

www.maganti.org
email: contact@maganti.org
Vamsi M Maganti



PDF created with pdfFactory trial version www.pdffactory.com




చెయ్యని కుండలో పొయ్యని నీళ్ళు
వెయ్యని సున్నం తియ్యగ ఉండు
- కొబ్బరి కాయ

వేసింది ఏమిరా తీసింది ఏమిరా
వేలుపెట్టి వాసన చూసింది ఏమిరా
- వేసింది సానరా , తీసింది చెక్కరా
వేలుపెట్టి వాసన చూసింది గంధం రా

చిన్న కంచం, పెద్ద కంచం
నూక బువ్వ , నూరు బొట్లు
- చంద్రుడు, మబ్బు, నక్షత్రాలు, వాన

దేహమెల్ల కళ్ళు, దేవేంద్రుడు కాడు
నరవాహనమెక్కు, నడువలేడు
తనకు ప్రాణము లేదు, ఇతర జీవుల జంపు
దీని భావమేమి తిరుమలేశా
- చేపలు పట్టే వల



PDF created with pdfFactory trial version www.pdffactory.com



నాలుగు కాళ్ళ నటారి
తోక లేసి తొటారి

- మంచం

తలయు తోక కలదు, నాలుకయును లేదు
కండ్లు రెండు కలవు, కానరాదు
పట్టిచూచినంత, ప్రాణము లేదురా
పిశ్వదాభి రామ పినురవేమ

- పాము కుబుసం

అంకపొంకాలు లేసిది

- శివ లింగం

అంగట్లో ఉంటాను
అంగీ ఇంట్లో పిప్పుతాను
ఎవరన్నా పట్టుకుంటే
నూతిలో దూకుతాను

- అరటి పండు

www.maganti.org
email: contact@maganti.org
Vamsi M Maganti



PDF created with pdfFactory trial version www.pdffactory.com





అంగట్లో పెట్టి అమ్మేది కాదు
తక్కెట్లో పెట్టి తూచేది కాదు
అది లేకుంటే పండగే జరుగదు
- ఆవు పేడ

అంగుళం గదిలో అరవై మంది
- అగ్గి పెట్టె

అడవి లో మాను ఎంత కోసినా ఎదుగుతుంది
- జుట్టు

అడ్డంగా కోస్తే చక్రం, నిలువుగా కోస్తే శంఖం
- ఉల్లి పాయ

www.maganti.org
email: contact@maganti.org
Vamsi M Maganti



PDF created with pdfFactory trial version www.pdffactory.com

 

అడ్డగోడ మీద ముద్దపప్పు
అటు తోసినా పడదు. ఇటు తోసినా పడదు

- ఎద్దు మూపురం

అణాకాణి మేక , దాని బొచ్చు నువ్వు పీక

- టెంకాయ పీచు

అందమైన అప్పన్న , మూతి లాగి నాకన్న

- మామిడి పండు

అర్ధరూపాయి మేక , దాని సంక నువ్వు నాక

- అన్నం తినే పళ్ళెం

www.maganti.org
email: contact@maganti.org
Vamsi M Maganti



PDF created with pdfFactory trial version www.pdffactory.com

 

అంబులో పుట్టింది, జంబులో పెరిగింది
అరచెయ్యికొచ్చింది, అంతరించి పోయింది
- పేను

ఆకాశం అప్పన్న, నేల దుప్పన్న
ముడ్డి పిసుకన్నా, మూతి నాకన్న
- మామిడి పండు

ఆకు అలము కాదు కాని ఆకుపచ్చన
కాయసున్నం కాదు కాని నోరు ఎర్రన
- చిలుక

ఆకాశంలో అరవై గదులు, గదికి ఒక సిపాయి
- తేనె పట్టు

www.maganti.org
email: contact@maganti.org
Vamsi M Maganti



PDF created with pdfFactory trial version www.pdffactory.com

 

కిట కిట తలుపులు
కిటారి తలుపులు
ఎప్పుడు తీసిన చప్పుడు కావు

- కనురెప్పలు

కానరాని అడవిలో నీళ్ళులేని మడుగు
నీళ్ళులేని మడుగులో కానరాని నిప్పు

- ఆకలి

కిందొక పలక
పైనొక పలక
పలకల నడుమ
మెలికల పాము

- నాలుక

చిటారు కొమ్మన మిఠాయి పొట్లం

- తేనె పట్టు

www.maganti.org
email: contact@maganti.org
Vamsi M Maganti



PDF created with pdfFactory trial version www.pdffactory.com





తండ్రి గరగర, తల్లి పీచు పీచు
బిడ్డలు మణి మాణిక్యాలు

- పనస పండు

తామరకమలం మీద కలువ పువ్వులు
కలువ పువ్వుల కింద సంపెంగ పువ్వు
సంపెంగ పువ్వు కింద దొండపళ్ళు
దొండపళ్ళలో మల్లె మొగ్గలు

- మొహము, కళ్ళు, ముక్కు, పెదవులు, పళ్ళు

పిల్లికి ముందు రెండు పిల్లులు
పిల్లికి వెనక రెండు పిల్లులు
పిల్లికి పిల్లికి మధ్య ఒక పిల్లి
మొత్తం పిల్లులెన్ని ?

- మూడు



PDF created with pdfFactory trial version www.pdffactory.com





గాలి కంటే వేగం కలది

- మనస్సు

గడ్డి కంటే దట్టమయినది

- చింత

నిద్రలోనూ కళ్ళు మూయనిది

- చేప

పుట్టి కూడా చేతనత్వం లేనిది

- గుడ్డు

రూపం ఉండీ హృదయం లేనిది

- రాయి



PDF created with pdfFactory trial version www.pdffactory.com

 

అక్కడెక్కడో తప్పెట కొడితే
అంతకు తగులు, ఇంతకు తగులు
చెరువులో ఉండే చేపకు తగులు
గాళ్ళలో ఉండే గొడ్డుకు తగులు
బాలింతకు తగులు

- పసుపు

నున్నటి బండ మీద
నూగులు ఎండబోస్తే
నాలుకలేసి పాము
నాక్కొనిపోయె

- మంగలి కత్తి

అంతులేని చెట్టుకు
అరవయినాలుగు కొమ్మలు
కొమ్మకు కోటి పువ్వులు
పువ్వుల్లో రెండే కాయలు

- ఆకాశం, చుక్కలు, సూర్యుడు, చంద్రుడు



PDF created with pdfFactory trial version www.pdffactory.com

 

ఉద్యోగం సద్యోగం లేదు
ఊరంతా వ్యాపకమే - తీరికే లేదు
- శునకం

పండు కాని పండు - పసిడి వెన్నెల చెండు
పువ్వు కాని పువ్వు - పూసుకుంటె నవ్వు
కర్ర కాని కర్ర - కరివేపాకు జుర్రు
గొడుగు గాని గొడుగు - కొరకరాని పిడుగు
- విభూతి పండు, కుంకుమపువ్వు, జీలకర్ర, కుక్కగొడుగు

పుట్టించువాడు
పుట్టించుదానికి
తాళి కట్టినవాడు
తగవుల తండ్రికి తండ్రి
-బ్రహ్మ



PDF created with pdfFactory trial version www.pdffactory.com

 

పచ్చనీ పెట్టెలో పిచ్చుకోనుంది
తెచ్చుకోబోతేను గుచ్చుకుంది
ఎంత గుచ్చుకున్నాకాని - ఏమయిన మరి గాని
తెచ్చుకోమాను - మెచ్చుకోమాను

- మొగలిచెండు

కాటిలో కాలాను, చాపిట్లో చచ్చాను
రోట్లో రుబ్బురాయికి తగిలి
రోషానికి వచ్చాను

- సున్నం

వంకర టింకర - శొ
వాని తమ్ముడు - అ
నల్లని పిల్లా - మి
నాకే మిస్తావు - తే
నాలుగు కాళ్ళు - మే

- శొంఠి, అల్లం, మిరియం, తేనె



PDF created with pdfFactory trial version www.pdffactory.com





కథలన్నీ వెతలాయె
కాపురం మెండాయె
నిన్న చచ్చిన కుందేలే
నేటికి కూరాయే

- కొయ్య తోటకూర

నడిచి పోయే నల్ల రాతికి
నాలుగే లింగాలు

- గేదె

సుర సుర కత్తులు
సురారి కత్తులు
రాజులు తెత్తురు
రాణుల కిత్తురు

- మొగలి పూవు



PDF created with pdfFactory trial version www.pdffactory.com

 

నల్లని పండు
పుల్లగనుండు
- చింతపండు

ఎండిన బావిలో
పిల్లలగంతులు
- పేలాలు

ఒళ్ళంత గిచ్చులు
కారాకు పచ్చన
కండంత తియ్యన
- సీతాఫలం

చుట్టూ కంప
కంపలో పెంకు
పెంకులో శంఖు
శంఖులో తీర్థం
- టెంకాయ



PDF created with pdfFactory trial version www.pdffactory.com

 

గడంత సానికి
ముంతంత కొప్పు
- జొన్నకంకి

చూడ కళ్ళు లేవు
నడవ కాళ్ళు లేవు
భుజమెక్కి చేతులు
పట్టుకుంటాడు
- చొక్కా

మంచంకింద మామయ్య
సంతకి వెళదాం రావయ్య
- చెప్పు



PDF created with pdfFactory trial version www.pdffactory.com




కటకట రాముల కడుపులో పుడితి
ఏమై పుడితి - ఏం సుఖపడితి
ఆడదానితో దెబ్బలు తింటి
ఆగకుండా పోయి అగ్గిలో పడితి

- పిడక

శివరాత్రికి జీడికాయ
ఉగాదికి ఊరగాయ

- మామిడి పిందె

ముక్కు మూరెడు
సిగ బారెడు

- వరిగింజ



PDF created with pdfFactory trial version www.pdffactory.com




మూడు కన్నుల వాడు ముక్కంటి కాడు
తలకు పిలక ఉండు తాత కాడు
తాత గుడికి పోవ తలకాయ పగిలెరా
ఎవరు వారు ?

- కొబ్బరి కాయ

బుద్ధి లెదు కాని బుద్ధినేర్పింతు
తోక కలదు కాని మేక కాను
నోరు లేదు కాని పరజీవిని కాను
ఎంచుడయ్యా రూపు నేనెవరిని

- తాటాకు గ్రంథం

బారసిడిపి ఉన్నా ఫణిరాజుని కాదు
పొడవు చారలున్నా పులిని కాదు

- పొట్ల కాయ



PDF created with pdfFactory trial version www.pdffactory.com

 

ఊరుకున్నది ఏది రా - ఊగులాడెది ఏదిరా
కాళ్ళసందున ఏమి రా - కమ్ముకొచ్చేది ఏది రా
ఊరుకున్నది ఆవు రా - ఊగులాడేది దూడ రా
కాళ్ళసందున చెంబు రా - కమ్ముకొచ్చేవి పాలు రా

ఇక్కడ ఉండవు అక్కడ ఉండవు
దొరవారి తోటలో ఉండవు
తింటే తీపి ఉండవు
ఉమిస్తే గింజలు ఉండవు
- వడగళ్ళు

Keywords: Telugu lo Podupu Kathalu, Chinna Pillalu, Podupu - Vidupu, Vadagallu, Potlakaya, Tataku Grandham, Kobbari Kaya, Pidaka, Jonna Kanki, Sitaphalam, Chintapandu, Koyya Totakura, Chokka, Cheppu, Pelalu, Eddu Moopuram, Aggi pette, Manassu, Kanu Reppalu, aakali, tata

www.maganti.org
email: contact@maganti.org
Vamsi M Maganti



PDF created with pdfFactory trial version www.pdffactory.com